విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 04, డిసెంబరు 2025

అరటి రైతులు ఆందోళన చెందవద్దు

మంత్రి బీసీ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అరటిని సాగు చేసిన రైతులు ఆందోళన చెందవద్దని మార్కెట్లో రోజురోజుకు ధర పెరుగుతున్నదని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. మండ లంలోని ఆయా గ్రామాలలో అరటి తోటలను ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్ర వేత్తలు బుధవారం పరిశీలించారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతో ఆయా గ్రామా లలో పర్యటించి కోతకు సిద్ధంగా ఉన్న అరిటీ పంటను పరిశీలించి రైతుల నుండి వివరాలు సేకరించారు. కోవేలకుంట్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్, శాస్త్రవేత్త హేమాద్రి తదితరులు మదనంతపురం, అబ్దుల్లాపురం గ్రామాలలోని అరటి తోటలను పరిశీలించారు. మొదటి ,రెండవ సంవత్సరంల పంటల అరటి గెలల నాణ్యతను,యాజమాన్య సాగు పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అరటి రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వీరి వెంట ఉద్యాన సహాయకులు రామ్మోహన్, భాష, రైతులు ఉన్నారు.

చిరుధాన్యాల ఆవశ్యకతపై శిక్షణ

విశాలాంధ్ర - సంజామల : ఆత్మ కర్నూలు వారి సౌజన్య ంతో కృషి విజ్ఞాన కేంద్రం, యాగంటి పల్లె వారి ఆధ్వ ర్యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 50 మంది మహిళలకు చిరుధాన్యాల ఆవశ్యకత, వినియోగం, పోషకాహార ప్రాముఖ్యత, ప్రాసెసింగ్ మొదల గు విషయాలపై బుధవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ శ్రీమతి జి.ధనలక్ష్మి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి కె.లక్ష్మీ ప్రియ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి జి.శాంత ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-గడివేముల : మండలంలోని దుర్వేసి బాట సమీపాన నేడు కాశిరెడ్డి నాయన 30వ ఆరాధన మహోత్సవ వేడుకలు నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు ద్వారం రామసుబ్బారెడ్డి, ద్వారం హైమావతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం నాడు ఉదయం మార్గశిర శుద్ధ పౌర్ణమి లక్ష్య పార్థివ లింగార్చణ పూజలు, గణపతి పూజ, పుణ్య వాచనం, కలిసస్థాపన, అవధూత కాశిరెడ్డి నాయన విశేషాలంకారణ జలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించ బడును, అనంతరం లక్ష్మీ గణపతి హెూమం, సుదర్శన హెూమం, గురు హెూమం, నవగ్రహ హెూమం, అవాహిత హెూమం, మహా పూర్ణాహుతి, అనంతరం మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కాశిరెడ్డి నాయన ఆరాధన మహెూత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.

పేదల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని జగజీవన్ రామ్ అని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ ఎదురుగా జగనన్న కాలనీ సమీపంలో జగ్ జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కంబగిరి స్వామి, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రలతో కలిసితో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల అందరూ కలిసి బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు సంకల్పించడం ఆనందం కలిగిస్తున్నది అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగసుబ్బయ్య,నాగరాజు, మద్దిలేటి, అవుకు మండల అధ్యక్షులు కొమ్ము బాలాంజనేయులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - చాగలమర్రి : మన చుట్టూ ఉండే సమాజాన్ని ఎయిడ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉన్నత పాఠశాల హెచ్ఎం మహబూబ్‌బాషు, ఎంఎల్‌హెచ్‌పి మాబు హుసేన్‌లు తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ డే మాసోత్సవాలను పురస్క రించుకుని బుధవారం మండలంలోని ముద్దూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించి, కూడళ్ల వద్ద ఎయిడ్స్పై అవగాహన కల్పించారు. ముద్దూరు గ్రామాన్ని ఎయిడ్స్ రహిత గ్రామంగా తీర్చిదిద్దు తామని ప్రతిజ్ఞ చేసారు. హెచ్ఎం మహబూబ్‌భాష, సిఎల్‌డబ్ల్యూ శాంత కుమారి, ఉపాధ్యాయులు,ఆరోగ్య,ఆశకార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులను కాపాడుదాం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: దివ్యాంగుల హక్కులను కాపా డటంతో పాటు సమాజంలో వారికి గౌరవం కల్పించాలని కోవెలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్దివ్యా ంగుల అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షుడు అందనం దేవరాజు, ఉపాధ్యక్షుడు చెన్నయ్య, ప్రచార కార్యదర్శి రమణ, మండల దివ్యాంగుల నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

రిజర్వాయర్లు సందర్శించిన విధానసభ కమిటీ

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు ఎన్టీఆర్ జలాశయమును బుధవారము శాసనమండలి విధానసభ సభ్యులు సందర్శించారు. వెలుగోడు రిజర్వాయర్ గురించి 2016 నందు శాసనమండలి విధాన సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అప్పుడు ప్రభుత్వము హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ మేరకు లైనింగ్ పనులు జరిగాయా లేదా , రిజర్వాయర్ నందు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని నింపుతున్నారా లేదా అనే విషయాలను పరిశీలనకు వచ్చారు. తెలుగంగ అధికారులు విధానసభ సభ్యులకు 2016నుంచి 2025 వరకు రిజర్వాయర్లో పూర్తిస్థాయిలో నీటిమట్టాన్ని నింపుతున్నట్లు తెలిపారు. విధాన సభ సభ్యులు రామచంద్రారెడ్డి శ్రీనివాసులు, ఇషాక్ బాషా,తెలుగంగ ఎస్సీ ప్రతాప్, ఈఈ శివశంకర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎస్.ఐ సురేష్, డిఇలు వెంకటేశ్వర్లు, నవజీవన్ రెడ్డి, ఏఇలు రవికుమార్,శరభ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకుల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలో రైతు భరోసా కేంద్రం నందు స్లీప్ - హుండాయ్ ప్రాజెక్టో భాగంగా బుధవారం నీటి ట్యాంకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన శాఖ అధికారి కె.చందన, బైఫ్ బిసల్డ్ సంస్థ నుంచి సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.సురేంద్రసాగర్, ఏపీవో ఎ.వెంకటేశ్ నాయుడు, పి.నారా యణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు స్థానిక రైతుల పొలాలను సందర్శించి మామిడి సహా వివిధ ఫలదా మొక్కల్లో కనిపించే కీటకాలు, వ్యాధుల నియంత్రణపై సూచనలు అందించారు.

వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా విభాగాలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను వందశాతం అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆదాయ వనరుల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో వనరుల వినియోగం, పర్యవేక్షణ, లక్ష్యసాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలని ఆదేశించారు. చేపట్టిన అంశాలపై తరచూ సమీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖలో గత ఏప్రిల్ నుండి నవంబర్ మాసం వరకు నిర్ణయించిన 596.63 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి 640.86 కోట్లు సాధించడమే కాకుండా 7.14శాతం వృద్ధి రేటు నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన నెలల్లో కూడా ఈ వేగాన్ని కొనసాగించి ఆదాయం మరింత పెంచాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌కు సూచించారు. మైనింగ్ శాఖ పనితీరును పరిశీలించిన కలెక్టర్ వార్షిక లక్ష్యం 530కోట్లు కాగా నవంబర్ వరకు కేవలం 143 కోట్లు మాత్రమే సాధించారని శాఖలో ఉన్న లోపాలను తక్షణం సరిచేయడంతో పాటు చెక్‌పోస్టులను బలోపేతం చేయాలన్నారు. వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ ఆదాయాల ను వృద్ధి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదాయం సృష్టించే వనరులపై నిరంతర పర్యవేక్షణ సాగించాలని, లక్ష్యాల సాధనలో రాజీ లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మంత్రి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలో రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. పట్టణం లోని కోర్టు ప్రాంగణం, శిథిలావస్థకు చేరడంతో కోర్టు భవనాలను పరిశీలి ంచారు. అనంతరం పాత తాసిల్దార్ కార్యాలయం పరిశీలించారు. అనం తరం అధికారులతో మాట్లాడుతూ కోర్టు,పాత తాహసీ ల్దార్ పునరుద్ధరణకు కావలసిన డిజైన్లు, అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనం తరం అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగరాజు, ఆర్ అండ్ బి ఏ ఈ హుసేని మంత్రి పిఏ మురళి మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రామలింగారెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అత్తర్ కలాం, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షుడు సలాం,ఎర్రగుడి భాస్కర్ రెడ్డి సీఐ ప్రవీణ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

స్మృతివనం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రభుత్వ హామీల అమలు పరిశీల నలో భాగంగా శాసనమండలికి చెందిన అస్యూరెన్సు కమిటీ నంద్యా ల జిల్లా, ఆత్మకూరులో పర్యటిం చింది. వైయస్సార్ స్మృతి వనం సందర్శనతో పాటు, దాని అభివృద్ధిపై కమిటీ సభ్యులు కీలక ప్రకటనలు చేసారు. ప్రభుత్వ హామీల అమలు తీరును పరిశీలించేందుకు అస్యూరెన్సు కమిటీ నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలంలో పర్యటించింది. కమిటీ చైర్మన్ ఇషాక్ బాషాతో పాటు సభ్యులు రామచంద్రారెడ్డి, కాపురి శ్రీనివాస్ ఈ పర్యటనలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మొదట వైయస్సార్ స్మృతి వనంను సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్మృతి వనాన్ని పర్యాటక రంగంగా మరింత తీర్చిదిద్దుతామని తెలిపారు. వైయస్సార్ మరణించిన పావురాల గుట్టను చూపే వ్యూ టవర్ ముఖ్యంగా, దివంగత నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి మరణించిన పావురాల గుట్టను వీక్షించేందుకు ఏర్పాటు చేసిన వ్యూ టవర్ గురించి కమిటీ కీలక విషయం వెల్లడించింది. వ్యూ టవర్ ఎక్కేందుకు వీలుగా త్వరలోనే లిఫ్టను ఏర్పాటు చేస్తామని అస్యూరెన్సు కమిటీ తెలియజేసింది. స్మృతి వనం అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కమిటీ సభ్యులు అధికారులను ఆదేశించారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం : కాటంరెడ్డి

విశాలాంధ్ర - శిరివెళ్ల : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందిస్తున్నటువ ంటి ఆర్థిక సహాయం పేదలకు వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బోయల కుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త డిష్ జాకీర్ సతీమణి ముంతా జ్‌కు సస్త్రచికిత్స అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే స్పందిం చారు. బుధవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీకాంత్ రెడ్డి బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

రాజకీయ కక్షతో ఎంపీటీసీపై దాడి గర్హనీయం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వైసీపీ ఎంపీటీసీ హరినాథ్ రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పొల ం పనులకు బయలుదేరిన సమయం లో జరిగిన ఈ దాడిలో ఆయన తలకు , శరీరానికి తీవ్ర గాయాల య్యాయి. దాడి వెనుక రాజకీయ ద్వేషం ఉందని హరినాథ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఈ ఘటనను ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతూ హరినాథ్ రెడ్డికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సం

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని భవిత కేంద్రం నందు ఘనంగా నిర్వహించారు. ఎంఈవో లు మాట్లాడుతూ దివ్యాంగ బాలుల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాస్థాయి పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పై జున్నిసా బేగం,ఎంఈఓ 2 మల్లికార్జున నాయక్ ,రిటైర్డ్ ఎమ్ఈవో శ్రీనాథ్,జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం తిమ్మయ్య ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రేమ్ కుమార్,ఐఆర్టీలు మియ్యా భాష,షహానాజ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించాలి

విశాలాంధ్ర-పాణ్యం : విభిన్న ప్రతిభావంతులలో దాగి ఉన్న మేధస్సును,ప్రతిభను వెలికి తీసినట్లైతే,వారికి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వారం అవుతామని మండల విద్యాధికారులు కోటయ్య సుబ్రహ్మణ్యం అన్నారు.మండల కేంద్రంలోని భవిత సెంటర్ నందు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం మండల విద్యాధికారులు కోటయ్య,సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు కోటయ్య, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ మూడో తారీకు జరుపుకునే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నాడు వికలాంగుల హక్కులు గౌరవం, శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా చేసుకోవాలని వారి హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వారి తల్లిదండ్రులు, శివ సాయి ప్రసాద్,సంపూర్ణ రావు ఐఆర్టీలు, కృష్ణప్రియ ఫిజియోథెరపీ, సీఆర్పీలు శివప్రసాద్, రాజశేఖర్లు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రవేట్ పాఠశాల బస్సులను వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరసు నాయుడు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ తిమ్మరసు నాయుడు, అధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు నియోజవర్గంలోని పలు ప్రవేట్ పాఠశాలలో గల బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి యాజమాన్యానికి డ్రైవర్‌కు తగు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. రహదారి నిబంధనలు తప్పక పాటించాలన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని, స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ నందు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐఎంఏ, లయన్స్ క్లబ్ సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు ఎంపీవి రమణయ్యల నిర్వహణలో దాదాపు 1000 మంది దివ్యాంగులు పలు ప్రాంతాల నుండి పాల్గొన్నారు. 1000 మందికి నూతన దుస్తుల,ఆరు కుట్టుమిషన్లు, 5 చక్రాల కుర్చీలు, 5 వినికిడి యంత్రాలు తదితర సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, ప్రభుత్వం రాగానే రూ.3వేలు దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచడం జరిగిందన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా డాక్టర్ రవికృష్ణ, రమణయ్య పాతిక సంవత్సరాలుగా వారి కోసం చేస్తున్న కృషి విశిష్టమైనదన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, ప్రాజెక్ట్ టైగర్ ఫీల్డ్ డైరెక్టర్ విజయ కుమార్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలపై పోలీసులు నిఘా పెట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : యువతను నిర్వీర్యం చేస్తున్న మద్యం,డ్రగ్స్ మత్తు పదార్థాలు గంజాయి తదితర వాటిపై ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలను, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయాలపై పోలీసులు నిఘా పెట్టాలని, గంజాయి రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉపన్యాసాలిచ్చిన ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నాయకులు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్నా ఏమైపోయారని ఆయన నిలదీశారు. రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ, గుంటూరులలో గంజాయి బహిరంగంగా విచ్చలవిడిగా దొరుకుతుందని, నెల్లూరులో పెంచలయ్య అనే యువకుడ్ని పట్టపగలే స్కూటర్‌తో ఢీకొట్టి, కత్తులతో పొడిచి చంపిన ఘటన చూస్తే గంజాయి మాఫియా ఎంత బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. హైస్కూల్ స్థాయి పిల్లల నుండి ఇంజనీరింగ్, పీజీ యూనివర్సిటీ స్థాయి యువత వరకు గంజాయి చేరుతుందంటే ఈ మాఫియాకున్న నెట్వర్క్ ఎంతవరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చని, ఈగల్ లాంటి ప్రత్యేక బలగాలు గంజాయిని నియంత్రించాలని పేర్కొన్నారు.

రైతుల అభివృద్ధికి తోడ్పాటు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తూ రైతన్నలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం మండలంలోని దుద్యాల గ్రామంలో రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ రైతన్నలకు అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ మాజీ కన్వీనర్లు నారపు రెడ్డి, జద్దు వెంకటరెడ్డి తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ మండల వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పంచ సూత్రాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ ఎ.షహబుదీన్, వ్యవసాయ అధికారి హేమలత అన్నారు. బుధవారం పట్టణంలో రైతు భరోసా కేంద్రంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పంచ సూత్రాల గురించి వివరించారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాటం రామిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు టపాల అశ్రఫ్ అలీ, ఏవోలు లలితమ్మ, రాజశేఖర్ ఎంపీఈవోలు వాజిద్, కిషోర్, రైతు నాయకులు మహబూబ్ బాషా, మాలిక్, ఆవుల రసూల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మస్త్యకారుల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని నియోజ కవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం పగిడాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో శ్రీశైలం బ్యాక్ వాటర్ గోకరాజు కుంట దగ్గర మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, చేపల ఉత్పత్తిని పెంచడానికి 62 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మత్సకార సహకార సంఘాలకు చేప పిల్లలను సరఫరా చేసిందన్నారు. దీనివల్ల మండలంలోని చెరువుల్లో చేపల ఉత్పత్తితో పాటు ఉత్పాదకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, లోకానంద రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రామ్ రెడ్డి, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, గంగన్న, జిన్ను రాంరెడ్డి, రవి, చాకలి రామస్వామి, రంగస్వామి, వెంకట్ నాయుడు, వెంకటేశ్వర్లు, మండ్ల మోహన్, గొల్ల వెంకట్ స్వామి, కె నారాయణ, అశోకు, ప్రభుత్వ మత్స్యశాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 48మంది బాధిత కుటుంబాలకు 22,62,837 వేల రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరమన్నారు. కాగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షులు శీలం హరికుమార్ రెడ్డి, ఆర్.కృష్ణాపురం నాయకులు రఘురామిరెడ్డి, వెంకట శివారెడ్డి, పాల్గొన్నారు.

రైతులు.. అధికారుల సూచనలు పాటించండి

విశాలాంధ్ర - వెలుగోడు: వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే రైతులు సాగు చేసిన పంటలో అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు అన్నారు. ఆర్ఎస్కెలలో పంచ సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుండి మద్దతు అనే అంశాలపైన రైతులకు అవగాహన కల్పించారు. వీటన్నిటిని ఉపయోగించుకొని మన జివిఎను ఎలా వృద్ధి చేసుకోవాలో వివరించారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ అదికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారిణి స్వాతి, వెటర్నరీ డాక్టర్ కిషోర్ కుమార్, ఆర్ఎఆర్ఎస్ సైంటిస్ట్ రమణమ్మ, మల్లేశ్వర రెడ్డి, బాలాజీ నాయక్, జిల్లా వనరుల కేంద్రం ఎడి చంద్రశేఖర్ రెడ్డి, ఐ కేపీ ఏపీఎం ,టీడీపీ మండల కన్వీనర్ శేషిరెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరాధనకు అంతా సిద్ధం..

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన గుట్టకొండ నరసింహస్వామి ఆలయంలో నేడు జరుగుతున్న కాశీనాయన దీపారాధనకు అంత సిద్ధం చేయడం జరిగిందని కమిటీ సభ్యులు నల్లగట్ల వెంకటేశ్వర్లు కేసి నరసింహులు తెలిపారు. గురువారం గుట్టకొండ నరసింహస్వామి ఆలయంలో జరగబోయే జరగబోయే కాశి నాయన దీపారాధనకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేసి ఆరాధనకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం బుధవారం రహదారి వెంట ఉన్న చెట్లను ముళ్ళ పదులను తొలగించడం జరిగిందన్నారు. ఆరాధనకు భక్తాదులు వచ్చికాశి నాయన స్వామి వారి ఆశీస్సులను పొందాలని వారు కోరారు.

మదర్ తెరిస్సా స్ఫూర్తితో సేవా ..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణ శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బుధ వారం కార్యక్రమ నిర్వా హకులు, సీనియర్ రిపోర్టర్ నూర్ బాషా ఆధ్యక్షతన నంద్యాల వాసి, ప్రముఖ పారిశ్రా మికవేత్త గొళ్ళ రాజేష్ ఆర్థిక సహకారంతో పేద, మధ్య తరగతి ప్రజలకు దీర్ఘకాలిక మందుల కొనుగోలుకై దాదాపు 100 మందికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం, ఏపీయూడబ్యూజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, కార్యక్రమ సమన్వ యకర్త, సీనియర్ జర్నలిస్ట్ నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆదరణ కోల్పోయి, సంపాదించేందుకు వీలులేని పేదల ప్రజలకు ఇటువంటి తోడ్పాటు ఎం తో చేయూతనిస్తుందని, ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహి స్తున్న గోళ్ళ రాజేష్ అభినందనీయుడని, ఈ కార్యక్రమాన్ని నంద్యాలలో ఇంత పెద్ద స్థాయిలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

సౌత్ జోన్ చెస్ పోటీలకు శాంతిరాం ఫార్మసీ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-పాణ్యం : పాణ్యం మండలం నెర వాడ సమీపంలోని శాం తిరం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని బి.వాసవిలత సౌత్ జోన్ చెస్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.సి.మధుసూదన శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన నెల్లూరులోని గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన జేఎన్టీ యూఏ సౌత్ జోన్ చెస్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిం దన్నారు. ఈ పోటీలలో ఫార్మా డీ ఐదవ సంవత్సరం చదువుతున్న బి.వాసవిలత ఈ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జేఎన్టీయూఏ సౌత్ జోన్ చెస్ పోటీలకు ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని వచ్చే సంవత్సరం మార్చి 2వ తేదీ నుండి విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ చెస్ పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌జియం,శాంతిరాం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివరాం,జేఎన్టియుఏ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిలర్ ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి విద్యార్థిని అభినంచారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.ముని శంకర్,కళా శాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం క్రీడాకారిణి అభినందించారు.

నేడు కలుగొట్లలో కాశి నాయన ఆరాధన

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్లలో వెలసిన కాశి నాయన క్షేత్రం లో గురువారం కాశి నాయ న 30వ ఆరాధన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదాన ప్రభువుగా పేరు బడిన కాశినాయన ఆరాధన ప్రతి సంవత్సరం డిసెంబర్ 4న జరుగుతుంది. ఈ ఆరాధన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గురువారం రాత్రి 12 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ ఆరాధన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ట్రాఫిక్ మళ్లింపు : కలుగోట్లలో జరుగుతున్న కాశీ నాయన ఆరాధన ఉత్సవాల సందర్భంగా 4వ తేదీ కోవేలకుంట్ల నుండి నంద్యాల కు వెళ్ళే రహదారిలో వాహనాలను దారి మళ్లించినట్లు సిఐ హనుమంత నాయక్ తెలిపారు. కోవెలకుంట్ల నుండి నంద్యాలకు వెళ్లే వాహనాలు ఆళ్లగడ్డ మీదుగా నంద్యాలకు వెళ్లేలా దారి మళ్లించారు. నంద్యాల నుంచి వచ్చే వాహనాలు ఆళ్లగడ్డ మీదుగా.. పసురుపాడు నుండి బనగానపల్లె వైపు వెళ్లేలా దారి మళ్లించినట్లు పోలీసులు తెలిపారు. నాలుగో తేదీ ఒకరోజు మాత్రమే ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సిఐ తెలిపారు.

ఆధార్ కేంద్రం తనిఖీ : ఎంపీడీవో



విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని 4వ సచివాల యంలోని ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆధార్ కేంద్ర పని తీరుపై ఆధార్ కేంద్రానికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కేంద్రానికి వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి ఎంపీడీఓ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత,వెల్ఫేర్ అసిస్టెంట్ వసుంధర, డిజిటల్ అసిస్టెంట్ విజయ్‌లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పత్తి రైతులను వెనక్కి పంపొద్దు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - ఆదోని : పత్తిలో తేమ శాతం సీసీఐ వారు కొనుగోలు చేసే దాని కంటే ఎక్కువ శాతం ఉన్నట్లయితే రైతులను వెనక్కి పంపించకుండా మిల్లుల ద్వారా కొనుగోలు చేయించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు. బుధవారం ఆదోనిలో బత్తిన అభిరామ్, లక్ష్మీ చెన్నకేశవ జిన్నింగ్, ప్రెస్సింగ్ యూనిట్‌లలో సీసీఐ ద్వారా జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఏ మండలం నుండి వచ్చారు, తీసుకొచ్చిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేశారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ రైతులను ఆరా తీశారు, తాము తీసుకొచ్చిన పత్తిని తేమ శాతం ఆధారంగా సీసీఐ వారు కొనుగోలు చేస్తున్నారన్నారు. కొంచెం రంగు మారినట్లయితే కొనుగోలు చేయడం లేదని, స్లాట్ బుకింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు కలెక్టర్‌కి వివరించారు. స్లాట్ బుకింగ్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. స్లాట్ బుకింగ్ చేసే సమయంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సాయం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పత్తిని తీసుకొని వచ్చే సమయంలో బాగా ఆరబెట్టి, పొట్టు తీసుకొని రావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. వచ్చే సారి పత్తి పంట వేసినట్లయితే, ఇప్పటి లాగా పత్తి పంట ఒకటే వేసి వాటి మీద ఆధారపడకుండా, పత్తి పంట మధ్యలో కంది పంట వేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలలో సాంకేతిక లోపాలు లేకుండా చూడాలన్నారు. తూకపు యంత్రాలు, మాయిశ్చరైజర్ మెషిన్‌ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్. పత్తి కొనుగోలు ప్రక్రియలో భాగంగా తూకం యంత్రాలు ఏవిధంగా పని చేస్తున్నాయని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం పత్తి తేమ శాతం ఎంత ఉందని కలెక్టర్ మాయిశ్చరైజర్ మెషిన్ ద్వారా స్వయంగా పరిశీలించారు. ఆదోని ఇంచార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, వ్యవసాయ శాఖ అధికారి బాలవర్ధి రాజు, ఆదోని తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

విశాలాంధ్ర - దేవనకొండ: రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. అధిక వర్షాలు, తుఫానుల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో జరుగు నిరసనలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవనకొండ సీపీఐ కార్యాలయం నందు సీపీఐ నాయకులు వై.శేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు, తుఫానులు కారణంగా రైతులు పండించిన ఉల్లి, టమోటా, పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పత్తి రైతుల బాధలు వర్ణాతీతం అన్నారు. రైతులు పత్తి పంటను అమ్ముకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందని, సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రకరకాల షరతుల తో రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. దీని కారణంగా రైతులు పత్తి పంటను అమ్ముకోలేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. పత్తిలో తేమ 12 శాతం పైగా ఉందని పత్తిని సీసీఐ ద్వారా కొనకుండా తిరస్కరిస్తున్న కారణంగా బయట తక్కువ రేటుకి పత్తిని అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. తక్షణమే షరతులను తొలగించి, పత్తిలో 20 తేమ శాతం ఉన్నప్పటికీ, సీసీఐ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో డిసెంబర్ 10న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మండల కేంద్రమైన ఆస్పరిలో జరుగు రోడ్డు దిగ్బంధనం కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని, ఆస్పరిలో జరుగు నిరసన కార్యక్రమంలో రైతు సోదరులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, సహాయ కార్యదర్శి సి.బజారి, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప, పట్టణ సహాయ కార్యదర్శులు వి.రాజశేఖర్, కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు కిష్టన్న, పెద్ద రంగన్న, భూపేష్, భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎమ్.రామాంజనేయులు, నల్ల చెలిమల శాఖ కార్యదర్శి ఎర్రిస్వామి, కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర, కుంకనూరు శాఖ కార్యదర్శి గోపాల్, సీపీఐ మండల నాయకులు లక్ష్మన్న, దస్తగిరి, రఫీ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ, రైతు సంఘం నాయకునికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర -దేవనకొండ: మండల కేంద్రానికి చెందిన సీపీఐ, రైతు సంఘం నాయకుడు మాల వెంకటేశ్వర్లు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటి శెట్టిలు బుధవారం వెంకటేశ్వర్లును పరామర్శించారు. అతనికి అందుతున్న వైద్యారోగ్య సేవలు గురించి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులను కోరారు. అనంతరం వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి నరసరావు, మండల నాయకులు కండప్ప, ప్రసాదు, హరిచంద్ర, తిమ్మప్ప, శేఖర్, వీరాంజి, కృష్ణ, రాజశేఖర్, ఆచారి, దస్తగిరి, జహంగీర్ హనుమప్ప, లోకేష్, రామాంజి, బజారి, పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

విశాలాంధ్ర - గూడూరు: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడ కో వాలని ఎస్సై హను మంత రెడ్డి తెలిపారు. బుధవారం నగర పంచాయతీలో ద్విచక్ర వాహనదారులతో ఎస్సై హనుమంత రెడ్డి సమావేశమై హెల్మెట్ ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడిపితే కుటుంబాలకు ఎంతో భరోసాగ నిలుస్తారని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతో చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటారని తప్పక హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు.

విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర కల్లూరు: నగరంలోని సృజన జూనియర్ ఒకేషనల్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం సృజన ఒకేషనల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఈగల్ సెల్ హెడ్‌కానిస్టేబుల్ ఎలీషా మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల ప్రమాదం ఉందన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరిక నష్టం మానసిక నష్టం సామాజిక ప్రభావాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమాదాస్ స్పందన వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ కి 1972 కి సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. విద్యార్థి విద్యార్థులకు డ్రస్సు వల్ల నష్టం జరిగే ప్రతిజ్ఞ చేయించారు. యువత భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు చేయాలంటూ విద్యార్థుల ఆందోళన

విశాలాంధ్ర - హొళగుంద: ఆదోని జిల్లాగా ప్రకటించాలంటూ హెబ్బటం పిరమిడ్ పాఠశాల హెడ్‌మాస్టర్ పాండు ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ఆందోళన చేశారు. విద్యార్థులు, ప్రజలతో ప్లకార్డులు పట్టుకుని వైఎస్సార్ సర్కిల్లో నినాదాలు ఇస్తూ ఆందోళన చేశారు. పిరమిడ్ పాఠశాల హెడ్‌మాస్టర్ మాట్లాడుతూ మండలంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఆదోని జిల్లాగా ప్రకటిస్తే మారుమూల గ్రామాల రోడ్లు ఎంతో బాగుపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నోత్సవ చదువులు చదువుకోవడానికి, రాకపోకలకు అనువుగా ఉంటుందని అన్నారు. ఆదోని జిల్లా ప్రకటించడానికి అందరూ ఏకతాటిపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆందోళనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర - కోడుమూరు: కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ బుధవారం కోడుమూరు పోలీస్ స్టేషన్‌తో పాటు సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, దస్త్రాలు, ఆవరణ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలనకు పోలీసులు మరింత శ్రమించాల్సి ఉందని పేర్కొన్నారు. పేట్రోలింగ్‌ను పెంచి,ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్, గాంబ్లింగ్, గంజాయి, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ బాబు ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తబ్రేజ్, ఎస్ఐడీవై స్వామి, పీఎస్ఐ మణికంఠ పాల్గొన్నారు.

మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేస్తాం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేసే వ్యాపార, వాణిజ్య సముదాయాల ఆస్తులను జప్తు చేస్తామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ హెచ్చరించారు. బుధవారం ముజఫర్‌నగర్ సమీపంలోని న్యూడిల్స్ తయారీ పరిశ్రమ యజమాని గోవర్ధన్‌నగర్ యస్.రాధాకృష్ణ మూర్తికి చెందిన రూ.8,33,761లు, ఆటోనగర్‌లోని స్టార్ మోటార్స్‌కు చెందిన రూ.4,96,566ల ఆస్తి పన్ను బకాయిలను అనేక ఏళ్లుగా చెల్లించకపోవడంతో సదరు రెండు వ్యాపార సముదాయాలను అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ విభాగ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశాల మేరకు మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి మూల బాధ్యత అని, పన్నుల రూపంలో నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయంతోనే రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్, వీధి దీపాలు, కాలువలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి సేవలను అందించగలమన్నారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోయేలా వ్యవహరించడం నగరపాలక సేవలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుం దని, నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించని వారిపై కఠిన చర్యలు తీసు కోవడం తప్పదన్నారు. ఆర్‌ఓలు జునైద్, వాజీద్, ఆర్‌ఐలు జీఎం శ్రీకాంత్, భార్గవ్, రాజు, సుహైల్, శివశంకర్, కె.శంకర్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు వచ్చేంతవరకు విరమించేది లేదు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చేంత వరకు పోరాటాన్ని విరమించేది లేదని తాలూకా అధ్యక్షుడు వీరేష్ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐఎఫ్‌టీయూ నాయకులు రాజు తెలిపారు. 17వ రోజు దీక్షల సందర్భంగా దీక్షల శిబిరంలో ఉద్యోగాలు కల్పించాలంటూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. 17 రోజుల నుండి కార్మికుల రోడ్డు మీద కూర్చొని వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని వారి తక్షణమే సంబంధిత అధికారులు చనిపోయిన కార్మికుల కుటుంబాలను దృష్టిలో తక్షణమే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ శాసనసభ్యులు వీరి సమస్యపై దృష్టి సారించి తక్షణమే వీరిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, రాజు, భీమన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులు నలుగురు డిబార్

విశాలాంధ్ర - కల్లూరు: రాయలసీమ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో నలుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు రాయలసీమ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ వెంకట బసవరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 8400 గాను 7566 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. 90 శాతం హాజరైనట్లు వారు తెలిపారు. రావుస్ డిగ్రీ కాలేజ్ ఎమ్మిగ నూరు ఒకరు, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఒకరు నలంద డిగ్రీ కళాశాలలో హనుమాన్ పూర్ పెద్దకడబూరు ఒకరు, సాయి డిగ్రీ కళాశాల పత్తికొండలో ఒకరు డిబార్ అయినట్లు ఆయన తెలిపారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాల్యంలోని పీడీకి ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మలు మాట్లాడుతూ 2023వ సంవత్సరం సమ్మె కాలపు మినిట్స్ కాపీని కూటమి ప్రభుత్వం రెండేళ్లయి నప్పటికీ వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు చేయడం లేదు న్నారు. యాప్‌లు రద్దు చేయాలని, ఆధార్లు ఆపార్ తదితర పనుల న్నింటిని రద్దు చేయాలన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న జరిగే చలో కలెక్టరేట్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా సెక్రెటరీ చౌడేశ్వరి, టి.కాంతమ్మ, సీఐటీయూసీ న్యూ సిటీ నగర కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

2026 మార్చి లోపు ఇండ్లు పూర్తి చేయాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: 2026 మార్చి నెల ఆఖరిలోపు ఇండ్లు పూర్తి చేయాలని హౌసింగ్ జిల్లా పీడీ చిరంజీవి, హౌసింగ్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి పర్యటించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ చిరంజీవి మాట్లాడుతూ గోనెగండ్ల పిఎంఎవై స్కీం కింద 658 ఇండ్లు పూర్తి కావాల్సింది. 456ఇండ్లు బెస్ మట్టం లెవెల్ ఉన్నాయి. పీఎంఏవై స్కీం కింద 2021, 2022, సంవత్సరంలో మంజూరు అయిన ఇండ్లకు బిల్లు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం అదనంగా 50వేలు పెంచింది. హౌసింగ్ లబ్దిదారులు దీనిని దృష్టిలో పెట్టుకొని ఇండ్లు మార్చి లోపు పూర్తి చేయాలని సూచించారు. కాలనీలో విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని విద్యుత్ ఏఈ విజయ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని హౌసింగ్ లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో మణి మంజరి, గ్రామ సర్పంచ్ పూజారి హైమవతి, ఏపీఓ అహ్మద్, పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి వీక్షించి అనంతరం గ్రామ రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పంటల ఆరోగ్యం, నేల ప్రాంతీయ జీవ వైవిధ్యాన్ని కాపాడుతుందని తెలిపారు. రసాయనాల వినియోగం తగ్గించే, నేలలో జీవ క్రియాశీలత పెంచే విధానాలను రైతులు అమలు చేస్తే అధిక దిగుబడి సహజంగానే వస్తుందని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం గురించి మాట్లాడుతూ తక్కువ నీటితో అత్యధిక లాభం పొందే మార్గం ఇదేనని, ముఖ్యంగా ఉల్లి, బొప్పాయి, చీనీ, ఉద్యాన పంటల తోటల వంటి పంటల్లో డ్రిప్ సాగు పద్ధతులు రైతులకు మంచి ఆదాయం అందిస్తున్నాయని తెలిపారు. రైతు సేవా కేంద్రాల విధి విధానాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీ పరికరాలు, పంటల ఇన్సూరెన్స్, మార్కెట్ లింకేజింగ్ వంటి అంశాలను రైతులకు వివరించి, వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

పెద్దకడబూరు నుంచి ఆదోని రోడ్డు పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: పెద్దకడబూరు, ఆదోని రోడ్డు పనులు చేపట్టాలంటూ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పెద్దకడబూరు నుంచి బైచిగేరి అడ్డు రోడ్డు వరకు రహదారి గుంతలమయంగా మారి పోయిందన్నారు. దీంతో గర్భిణులు ఆదోనికి ఆసుపత్రికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. వాహన దారులు సైతం కిందపడి తీవ్ర గాయాలు అయిన సంఘటనలు చాలా ఉన్నాయ న్నారు. గత ప్రభుత్వంలో రోడ్డు పనుల కోసం నిధులు మంజూరు చేసిందని, కానీ ఇంతవరకు ఎలాంటి పనులు జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఎలాంటి మార్పు లేదని తెలిపారు. మొన్న జిల్లా కలెక్టర్ పెద్దకడబూరు - బైచిగేరి రోడ్డుకు 6.4 కోట్లు రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారన్నారు. తక్షణమే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాయకులు బొడ్డన్న, ఆంజనేయ, సుభాన్, ఖాజా, ఇస్మాయిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి పనికి తగ్గ వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో పనిచేస్తున్న స్కిల్ సెమీస్కిల్డ్ అన్ స్కిల్డ్ లో పని చేస్తున్న సిబ్బందికి పని తగ్గట్టు వేతనం చెల్లించడం లేదని, లేబర్ యాక్ట్ ప్రకారం పనికి తగ్గ వేతనం చెల్లించాలన్నారు. ఆఫీసులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగస్వామి, గ్యారేజీ కార్యదర్శి మిస్సయ్య, రాజు, ఔట్సోర్సింగ్ ఎంప్లా యిస్ అసోసియేషన్ నాయకులు హనీ, నవీన్, రాము, దొరబాబు, రాజశేఖర్, రామాంజనేయులు ఆర్టీసీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సదస్సులో కేఎంసీ ఫార్మకాలజీ విద్యార్థినికి మొదటి బహుమతి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు వైద్య కళాశాలకు చెందిన ఫార్మకాలజీ పీజీ విద్యార్థిని డాక్టర్ ఎస్.జ్యోత్స్న గత నెల 28, 29 తేదీలలో కోయంబత్తూరులో జరిగిన జాతీయ స్థాయి ఫార్మకాలజీ నాప్టికాన్ 2025 సదస్సు నందు పాల్గొని పేపర్ ప్రెసెంటేషన్ విభాగంలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నర్సమ్మ విద్యార్థినితో పాటు ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజేష్‌ను అభినందిం చారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఈ విద్యార్థినిని మిగిలిన విద్యార్థులు ఆద ర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇలాంటి సదస్సులలో మన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు విరివిగా పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ ఇతర అధ్యాప కులు డాక్టర్ రాజేశ్వరమ్మ, డాక్టర్.రవి రాజ్ డాక్టర్.హరిత, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ఇతర పీజీలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: ఎన్జీవోస్ అసోసియేషన్ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి.ప్రభాకర్ రెడ్డి, కర్నూలు నగర అధ్యక్షులు ఎంసీ కాశన్నలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4న గురువారం నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లె ఉదయానంద రెసిడెన్సీ నందు జరుగుతుందని వారు తెలిపారు. సమావేశానికి రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దస్తగిరి రెడ్డిలు హాజరవుతాన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు.

ప్రజా పోరాటాలకు విరివిగా విరాళాలు ఇవ్వండి

విశాలాంధ్ర - కర్నూలు : సీపీఐ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం నగరంలో దాదాపు పది దళాలతో ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. 17వ వార్డులోని సెంట్రల్ ప్లాజా నుండి విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి టీం లీడర్ సి.మహేష్ పార్టీ కార్యకర్తలు విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.జగన్నాథం, మునెప్పలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న సీపీఐకి విరివిగా విరాళాలు ఇవ్వాలనలన్నారు. పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులు, కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు, ఇంటి అద్దెలు చెల్లించలేక కొనలేక తినలేక ఇబ్బందులు పడుతుంటే ఆ ఇబ్బందుల్ని తమ ఇబ్బందులుగా భావించి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రోజు ఏదో ఒక సమస్య పైన ఎర్రజెండా భుజాన వేసుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. విరాళాల సీపీఐ నగర సహాయ కార్యదర్శి జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్, ఈశ్వర్, గణేష్ శాఖ కార్యదర్శులు కుమార్ రాజా, రామచంద్ర, రామాంజి, రాముడు, సులోచనమ్మలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అవకతవకలపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - కోడుమూరు : మండలంలోని గోరంట్ల అంగన్వాడీ కేంద్రంలో సేవల నాణ్యతపై జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆకస్మిక తనిఖీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం గోరంట్ల గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్‌లలో నమోదు చేసిన గుడ్ల సంఖ్యకు, కేంద్రంలో ఉన్న స్టాక్‌కు పొంతన లేకపోవడం, టేక్ హెరామ్ రేషన్ పంపిణీ లోపాలు, రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించకపోవడం, పిల్లలకు పాఠాలు నేర్పడంలో నిర్లక్ష్యం వంటి అంశాలను కలెక్టర్ డాక్టర్ సిరి గట్టిగా ప్రశ్నించారు. విధుల్లో నిర్లక్ష్యం చూపిన అంగన్వాడీ టీచర్ ఫాతిమాను వెంటనే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్ ఐసీడీఎస్ పీడీ విజయకు ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలలను తహసీల్దార్, ఎంపీడీఓలు తప్పనిసరిగా తరచుగా సందర్శించాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఐసీడీఎస్ పీడీ విజయ, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రాముడు, సీడీపీవో వరలక్ష్మి, సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

డిమాండ్ ఆధారిత పంటలు వేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: రైతులు డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి సుచరిత ఆధ్వర్యంలో రైతన్నా మీ కోసం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఒకటే పంటలు కాకుండా డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలన్నారు. పురుగు మందులు ఎక్కువ వాడకుండా వ్యవసాయ రంగంలో టెక్నాలజీ, డ్రోన్లు, స్పింకర్లు వాడాలన్నారు. బీసీ సాధికార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ ఛైర్మన్ మీసేవ ఆంజనేయులు, వీఏఏ రాఘవేంద్ర, సోని, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ హనుమంతు, డీలర్లు ఆశన్న, ఇమ్మానుయేలు, హనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల నరసన్న పాల్గొన్నారు.

మత్తు పదార్థాల బారి నుండి యువతను కాపాడుకుందాం

విశాలాంధ్ర - ఆదోని క్రైం: మత్తు పదార్థాల బారి నుండి యువతను కాపాడుకుందామని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిలు షాబీర్ భాష శ్రీనివాసులు ప్రశ్నించారు. బుధవారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిరోజు గంజాయి రవాణా జరుగుతుందని ప్రతిరోజు ఎక్కడో ఒకచోట గంజాయిని పట్టుకున్నాం అనే వార్తలు రోజు చూస్తూనే చదువుతూనే ఉన్నామన్నారు. ఎప్పుడూ లేనివిధంగా విశ్వవిద్యాలయాలు, మొదలుకొని పాఠశాలల వరకు మారుమూల గ్రామాలు మొదలుకొని రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ గుంటూరులలో సైతం గంజాయి బహిరంగంగా విచ్చలవిడిగా దొరుకుతుంటే పాలకులు ఏం చేస్తున్నారని వారు నిలదీశారు. ఈ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటుంటే అధికారులు పాలకులకు పట్టదా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, రాజు, ఆదోని పట్టణ కార్యదర్శి అంజిత్ గౌడ్, నగర నాయకుల దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యు.దస్తగిరి, నగర నాయకులు శ్రీకాంత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి: అర్హులైన పేదవాళ్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో పత్తికొండ నియోజక వర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాళ్లకు ఇళ్లస్థలం కేటాయిస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ మాట్లాడుతూ కొండల్లో, గుట్టల్లో కాకుండా అనువైన ప్రదేశాలలో ఇళ్లస్థలాలు పంపిణీ చేయా లని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాల్నారు. మండ లంలో ప్రమాదాలకు కారణమైన ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ భూమిలో అనుభవంలో ఉన్న ప్రతి రైతుకు డి.పట్టా మంజూరు చేయాలన్నారు. సీపీఐ మండల నాయకులు చిన్నమాదులు, డి.రాజు పాల్గొన్నారు.

పెద్ద హరివాణం వద్దు.. హొళగుంద ముద్దు

విశాలాంధ్ర - హొళగుంద: పెద్ద హరివాణం మండలం వద్దే, వద్దని హొళగుంద మండలం ముద్దని మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. హొళగుందలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల నుండి కొందరు హొళగుందా మండలాన్ని విభజించాలంటూ మండలంలోని గజ్జిహళ్లి, వందవాగలి, పెద్ద గోనెహాల్, ఎండీ హళ్లి, ఇంగ్లండ్ హాల్ గ్రామాలను కలపాలంటూ ప్రయత్నించడం తగదని అన్నారు. ఐదు గ్రామాల ప్రజల అభీష్టం మేరకు హొళగుంద మండలంలోని గ్రామాలు కలిసి ఉండాలని పెద్ద హరివాణం మండలంలోకి కలిపితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. హొళగుంద మండలంలో ఉన్న ఐదు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, కొత్త మండలంలోకి వెళితే ప్రజలు తీవ్ర నష్టపోతారని ఆందోళన చెందారు. ఎన్నో ఏళ్ల నుండి కలిసి ఉన్న మండల అన్ని విభజిస్తామంటూ ఒప్పుకోమన్నారు. హొళగుంద మండలం నుండి ఐదు గ్రామాలను పెద్ద హరివణం మండలంలో కలప వద్దంటూ సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఆదోని జిల్లా చేయడానికి తాముసంపూర్ణంగా మద్దతు పలుకుతామని 30 కిలోమీటర్ దూరంలో ఉన్న ఆదోని జిల్లా చేస్తే ఆలూరు తాలూకాతో పాటు హొళగుంద మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని వైద్య, విద్య, ఉపాధి రంగాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అందరూ ఏకతాటిపై నిలిచి ఆదోని జిల్లాగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యుడు చిదానంద మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు గజ్జిహళ్లి, వందవాగాలి, పెద్ద గోనె హల్, ఎండీ హళ్లి, ఇంగళ దహా ల్ గ్రామాలను హొళగుంద మండలంలోని కలపాలని డిమాండ్ చేశారు. మండలాన్ని విభజించి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తే ప్రజలతో పాటు ఉద్యోగులకు, రైతులకు, విద్యార్థులకు తో పాటు అందరికీ ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. సమావేశంలో కూటమి నాయకులు ఏఈఎస్ ప్రసాద్, దుర్గప్ప, మోయిన్, హనుమంతు, జంగాల రామాంజి, ఎం.హుస్సేన్ పీరా, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర -వెల్దుర్తి : నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమ ప్రభుత్వమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మండల కేంద్రంలో సీహెచ్ ఎక్స్‌రే యంత్రాన్ని, ల్యాబ్‌ను ప్రారంభించేందుకు ముఖ్య అతిధులుగా వచ్చిన ఎమ్మెల్యే శ్యాంబాబుకు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బుధవారం వెల్దుర్తికి చేరుకోగానే వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఎక్స్‌రే మిషన్, ల్యాబ్‌ను ఎమ్మెల్యే, జెసిలు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హెచ్ఎస్ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎస్ ఛైర్మెన్ అయిన పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వైద్య అధికారులకు సూచించారు. వైద్యశాలలో సిబ్బంది కొరత, జనరేటర్, డైనింగ్ హాల్, మెయిన్రోడ్డు నుంచి రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేకు డిసిహెచ్ఎస్ డాక్టర్. జఫ్రుల్లా.విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే శ్యాంబాబు స్పందిస్తూ మాట్లాడారు. వైద్యశాలలో మౌలికవసతులు కల్పించేందుకు తమ పూర్తి సహకారంఅందిస్తామన్నారు. డెంటల్ ఎక్స్ రే మిషన్కు తన గ్రాంటు నుంచి రూ.1.50 లక్షల నిధులు ఇస్తామని సభాముఖంగా ఎమ్మెల్యే ప్రకటించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. మందులు ఏవేవి ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేశ్యాంబాబును వైద్యశాల వైద్యాధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫుల్లా, సిహెచ్సి మెడికల్ ఆఫీస్ సర్డాక్టర్, బాలచంద్రారెడ్డి, వైద్యుల బృందం, హెచ్ఎస్ కమిటీ సభ్యులు ఈఎల్ తిరుమలేష్ గౌడ్, పి.లక్ష్మీరెడ్డి, నాయకల్లుబాబ్జి, తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో సుహాసినమ్మ, ఆర్డీ రవికిశోర్, జిల్లా టీడీపీ నాయకులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీఎంలో జేఎన్టీయూ బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-పాణ్యం: మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జేఎన్టీయూఏ బాస్కెట్బాల్ జట్టు ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు ఈ పోటీలను జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ చివరి వారంలో బెంగుళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే జాతీయ బాస్కెట్బాల్ పోటీలలో ఎంపికైన అమ్మాయిలు చెన్నైలోనీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జనవరిలో జరిగే జాతీయ పోటీలలో అబ్బాయిలు పాల్గొంటారని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలతో ఆరోగ్యం పొంద వచ్చు అన్నారు. జేఎన్టీయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన 80 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు, బాస్కెట్బాల్ కోచ్ జగన్నాథరెడ్డి, బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఇండియన్ రిఫరీ నరసింహారావు, ఆల్ ఇండియా బాస్కెట్బాల్ ఏపీ పోలీస్ స్పోర్ట్స్ కోచ్ శ్రీనివాస్ నాయుడు, నంద్యాల అర్బన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవి రెడ్డి, కోచ్ లు నవీన్ కుమార్, పీడీలు వెంకటేష్, చంద్రారెడ్డి, వెంకటేష్ నాయక్, ముని శంకర్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చిన్న కొప్పెర్లలో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండల పరిధిలోని చిన్న కొప్పెర్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి లతో పాటు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి చెందిన డాక్టర్ కవిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ రవి ప్రకాష్ రెడ్డిలు హాజరయ్యారు. రైతులతో సమావేశమై రైతులకు పలు సూచనలు చేశారు. నీటి లభ్యతా వినియోగం, బిందు సేద్యం, డిమాండు ఆధారిత పంటలు సాగు అలాగే అగ్రిటెక్నాలజీ వ్యవసాయ యాంత్రీకరణ, పంట మార్పిడి యంత్రాల వినియోగంపై రైతులకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో భాగంగా టమోటో కూరగాయల సాగు ఆహార శుద్ధి అంశాలు వివరించారు రైతులకు ప్రభుత్వ అందించే ప్రభుత్వ పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సబ్సిడీ వ్యవసాయంత్రీకరణ మొదలైనవి వాటి గురించి రైతులకు వివరించారు. రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లంపాడు, చిన్న కొప్పెర్ల, పెద్దకొప్పెర్ల గ్రామ ప్రజలు ఏఈఓ రమణ, వీఏఏ లు ధరణి, అఫ్రిన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

యాక్షన్ ప్లాన్‌పై రైతులతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - కోడుమూరు : వ్యవసాయ, ఉద్యానవన,పశుసంవర్ధక శాఖలకు సంబంధించిన పథకాల అమలు, రాబోయే వ్యవసాయ సీజన్ల ప్రణాళిక, గ్రామ,మండల యాక్షన్ ప్లాన్ అంశాలపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.రవిప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రైతు సేవ కేంద్రంలో మండల స్థాయి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయా శాఖల ఉన్నతాధికారులు వెటర్నరీ జేడీ హేమంత్ కుమార్, వ్యవసాయశాఖ ఏడీ సాలు రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీ రామసుబ్బారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి మదన్మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

దేవరగట్టు హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - హొళగుంద: ప్రసిద్ధ శైవ క్షేత్రమైన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి హుండీ లెక్కింపును బుధవారం దేవరగట్టు చైర్మన్ వీర నాగప్పఆధ్వర్యంలో జరిగింది. రూ.7.20 లక్షల నగదుతో పాటు మూడు గుర్రాలు, 20 గ్రాముల వెండి ఆదాయం ఆలయానికి వచ్చిందని చైర్మన్ తెలిపారు. ఎస్సై జి.దిలీప్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. చైర్మన్ వీర నాగప్ప మాట్లాడుతూ నాలుగు నెలల ఉండి లెక్కింపు లెక్కించామని వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. లెక్కింపుల్లో చైర్మన్, ఉప చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు మూడు గ్రామాల పెద్దలు ఎస్సై దిలీప్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ పెద్దన్న, గురు ప్రసాద్, రామాంజనేయ రెడ్డి, సుధాకర్, రాజగోపాల్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హాజరుపెంచేందుకు పనులను గుర్తించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఉపాధి కూలీల హాజరు పెంచేందుకు పనుల గుర్తింపును వేగవంతం చేయాలని ఎంపీడీవో రాణెమ్మ అన్నారు. మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వలసలను నివారించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనులను గుర్తించి ప్రారంభించాలని ఎంపీడీఓ రాణెమ్మ ఉపాధి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం వలసల నివారణపై దృష్టి సారించిందని అందులో భాగంగా ప్రస్తుతం సో పిట్స్, పశువుల షెడ్లు, కపోస్ట్ ఫీట్స్ పనులను వేగవంతం చేయాలని ఆమె ఉపాధి సిబ్బందికి సూచించారు. ఉపాధి కూలీల హాజరు పెంచేందుకు పనులను గుర్తించాలన్నారు. సిబ్బంది విధులలో ఏమాత్రం అలసత్వంవహించకుండా సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. ఏపీఓ రామన్న, జెఈ రంగస్వామి, అసిస్టెంట్లు తదితర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో రైతన్న మీ కోసం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం చేపట్టిం దని రైతన్నల సాగును లాభదా యకంగా మార్చేందుకు బుధవారం జరిగిన రైతన్న మీ కోసం అనే వినూత్న కార్యక్రమం పండుగ వాతా వరణంలో జరిగిందని బోయలకుంట్ల గ్రామ పీఏసీఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయలకంట్ల గ్రామంలో సొసైటీ సీఈఓ కానాల దస్తగిరి అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ యూనివర్సిటీ ప్రొఫెసర్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు అధికారులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సాగును లాభసాటిగా మార్చేందుకు అధిక దిగుబడులు సాధించేందుకు తక్కువ పెట్టుబడితో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతూ పండుగ వాతావరణం సృష్టించాలన్న లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం నవంబర్ నెల 24 నుంచి రైతన్నా మీ కోసం అనే కార్యక్రమాన్ని ప్రారంభించిం దన్నారు. బోయలకుంట్ల సొసైటీ సిబ్బంది వ్యవసాయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర -చిప్పగిరి: దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మండల దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు మునెప్ప, నగర డోన గోవింద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు మునెప్ప, నగర డోన గోవింద్ ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన దివ్యాంగులకు అందించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా దివ్యాంగులను ఎక్కడ తక్కువ చేయకుండా ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సమావేశమునకు హాజరైన వారికి దేగుల హాల్ తిమ్మయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యుఆర్‌డిఓ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వెలుగు ఏపీఎం శివయ్య, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, సురేంద్ర నాథ్, దివ్యాంగుల సెక్రటరీ లక్ష్మీప్రసన్న, మారుతి ప్రసాద్, సమాఖ్య మెంబర్లు రాజన్న, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర -ఆలూరు : అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ.. రైతన్న కోసం కార్యక్రమాన్ని బుధవారం ఆస్పరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు ప్రసంగం వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొని మాట్లాడుతూ రైతు కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా ఉంటారని రైతులందరూ ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఆలూరు ఏడిఏ చెంగల్ రాయుడు, ఎంపీడీవో గీతావాణి, ఏవో సురేంద్ర కుమార్, సొసైటీ చైర్మన్ రత్నమ్మ, కృష్ణ యాదవ్, బిజెపి తాలూకా ఇన్చార్జి వెంకటరాముడు, రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, జనసేన మండల కన్వీనర్ అరవింద్, సర్పంచ్ ఆంజనేయ, ఎంపీటీసీ నరసన్న, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

విశాలాంధ్ర - కల్లూరు: త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలనిలి కర్నూలు బిర్లా కాంపౌండ్ లోని సాయి వసంత్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశాన్ని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా, బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అధ్యక్షత వహించారు. యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అయ్యన్న యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ధనుంజయ ఆచారి, అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు సింధూ నాగేశ్వరరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రిక, సీనియర్ మహిళా నాయకురాలు నాగేశ్వరి నాయుడు, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ టీజీ శ్రీనివాసులు, బీసీ యువ నాయకులు శ్రీరామ్ యాదవ్, వెంకటేశ్వర్లు, రవి, రాము యాదవ్, భరత్ భూషణ్, లక్ష్మన్న, ప్రియాంక యాదవ్, రాము, సవారన్న తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఉపేంద్ర

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఏపీ ప్రభుత్వ నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి బనవాసి ఫారం మహమ్మద్ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ భవన్‌లో కర్నూలు జిల్లా ఏపీ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీను రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బనారాయణ ఆదేశాలు మేరకు ఏపీ ప్రభుత్వ నాలగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సి.గోపాల్ కృష్ణ, నంద్యాల జిల్లా అధ్యక్షుడు జి.గోవిందు సమక్షంలో ఎన్నుకున్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడుగా బి.ఉపేంద్ర (కార్మిక శాఖ), సహాయ అధ్యక్షులుగా పి.అబ్దుల్ మజీద్ (వైద్య ఆరోగ్య శాఖ), ఉపాధ్యక్షుడుగా కె.సుబకర్ (పట్టుపరిశ్రమ శాఖ), శ్రీరామకృష్ణ (న్యాయ శాఖ), కార్యదర్శిగా ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారంకు చెందిన ఎం మహమ్మద్ (పశుసంవర్ధక శాఖ), సంయుక్త కార్యదర్శిగా ఎస్ చాంద్ బాష (రెవెన్యూ శాఖ), ట్రెజరర్‌గా ఎం.బాలస్వామి (రెవెన్యూ శాఖ), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.యశ్వంత్ కుమార్ (జిల్లా కోఆపరేటివ్ సొసైటీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రైతన్న మీకోసం ప్రజా వేదిక కార్యక్రమం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతన్న మీకోసం ప్రజా వేదిక కార్యక్రమం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో విజయవంతంగా నిర్వహించబడింది. దొడ్డనగేరి రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి బివిజి సుధాకర్ పాల్గొని రైతులతో మూడు సాగు సీజన్లకు సంబంధించిన వ్యవసాయ కార్యచరణ పట్ల ప్రణాళికపై వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ సహాయ సంచాలకులు బలవర్ధిరాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులతో పరస్పర చర్చలు నిర్వహించి, గ్రామ వ్యవసాయ కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవడం, కళనుగుణంగా పంటల సాగు పాటించడం రైతులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ పెద్ద హరివాణం దేవేంద్రప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అరేకల్ రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమాపతి నాయుడు, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమలైకి ప్రయాణం

విశాలాంధ్ర - నందికొట్కూరు: ఎంతో కఠిన నియమాచరణ, పవిత్రమైన 41 రోజుల మండల దీక్షను సంపూర్ణ భక్తిశ్రద్ధలతో ఆచరించిన అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలై యాత్రను ఘనంగా ప్రారంభించారు. నందికొట్కూరు పట్టణ కోట వీధిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పరిసరాలు శబరిమలయ్య శోభను తలపించాయి. దీక్ష పూర్తిచేసుకున్న స్వాములు పవిత్ర ఇరుముడులు ధరించి, స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో భక్తి పరవశంలో శబరిమలై పయనమయ్యారు. వారి అడుగులు భక్తి మార్గాన్ని అలంకరించగా, భజనలు, హారతులు, ప్రత్యేక పూజలు ఆ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక ఉత్సవంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మరియు సమాజ సేవకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు పాల్గొని స్వాములకు హారతులు ఇచ్చి, వారి పాదయాత్ర విజయవంతంగా పూర్తికావాలని స్వామి వారిని ప్రార్థించారు. 41 రోజులు దీక్ష అనేది కేవలం నియమం కాదు మనసు, మనస్తత్వం, మన శరీరం శుద్ధమయ్యే పవిత్ర యజ్ఞం అని స్వాములు ఇరుముడి ధరించి శబరిమలై బయలుదేరడం తమ కుటుంబాలకు శుభం, ఆశీర్వాదం అన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన పలువురు వైకాపాను వీడి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నర్సాపురం గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు, చికిరి చిన్న వెంకటన్న మాజీ సర్పంచ్, మంగలి సుబ్బా నరసింహులు, నేరళ్ల వెంకటేష్, చిపిరి నరసింహుడుతో పాటు 20 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలను ఆకర్షిస్తున్నాయన్నారు. వైసిపి అవినీతి పాలనతో విసిగిపోయిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కులగనతోనే ఓబీసీల అభివృద్ధి సాధ్యం నిరంజన్

విశాలాంధ్ర - బనగానపల్లె: కులగణతోనే ఓబీసీల అభివృద్ధి సాధ్యమని బాంసెఫ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నిరంజన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో డిసెంబర్ 14 వ తేదిన కర్నూలులో జరిగే ఓబీసీ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డాక్టర్ నిరంజన్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నేషనల్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్నూలులోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ జరిగే ఓబీసీల సభను నియోజకవర్గంలోని ఓబీసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 60 శాతం ఉన్న ఓబీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సమాజ్వాది పార్టీ రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ సిద్ధపు పాండురంగ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈ. వెంకటరమణ గౌడ్, ఆర్ పి ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శివ కృష్ణ ,నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజినవేముల శ్రీనివాసులు, బీసీ సంఘం నాయకులు జి మద్దయ్య యాదవ్, డాక్టర్ కుమ్మరి వీరన్న, వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీరాములు యాదవ్, మనోహర్, టైలర్ దస్తగిరి, నందవరం శ్రీనివాసులు, బుద్ధిష్ట సంఘం ఓబులేసు, నారాయణ, తిమ్మయ్య, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అన్నదాతలకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలోని అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ, ఉద్యాన అధికారి దస్తగిరిలు తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామనందు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు, అనుబంధ శాఖల అధికారులు కలిసి రాబోవు మూడు పంట కాలములు సంబంధించి వ్యవసాయ, అనుబంధ శాఖలలో రైతులకు సాగు మెలుకువలు, నూతన సాగు పద్ధతులు పాటించడం, చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచడం అదేవిధంగా విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం, తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడి సాధిస్తూ రైతుకు మంచి గిట్టుబాటు ధర సాధించడమే లక్ష్యంగా రైతులతో చర్చించి ఒక ప్రణాళిక రూపొందించి ప్రభుత్వం నుండి రైతులకు సహాయం అందే విధంగా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఉద్యాన అధికారి దస్తగిరి మాట్లాడుతూ రైతులు సబ్సిడీలు వాడుకొని ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు,ఆయిల్ పామ్ వేసుకొని అధిక ఆదాయం పొంద గలరని తెలిపారు .కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యాన సహాయకులు, సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసిన మంత్రి ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నూనెపల్లె మార్కెట్ యార్డ్‌కు భద్రత, రక్షణ కల్పించడంలో కీలకమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు కాంపౌండ్ వాల్ నిర్మించడం వలన ఇక్కడ జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలకు, రైతులకు, నిల్వ చేసిన సరుకులకు పూర్తి భద్రత లభిస్తుందన్నారు. ఈ నిర్మాణంతో నూనెపల్లె మార్కెట్ యార్డ్‌కు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, యార్డు కార్యదర్శి కల్పన, గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, వెంకటేశ్వర్లు, బ్యాంకు తిమ్మయ్య, సుబ్బరాయుడు, మిద్దె ఉసేని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగప్రసాద్, కమిటీ సభ్యులు స్వామి నాయక్, నూర్ బాషా, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం.. గ్రామ సభలో పాల్గొన్న మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల మండలం పులిమిద్ది గ్రామంలో రైతన్న మీకోసం - గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త పథకాలు, పంటల సాగులో మెళకువలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ, వ్యవసాయానికి సంబంధించిన అనేక అంశాలపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగిందని, కొత్త వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. ప్రభుత్వ రాయితీలు, సహాయక చర్యల గురించి రైతులకు వివరించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ గ్రామ సభలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఎమ్మార్వో శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, టిడిపి కన్వీనర్ విశ్వనాథరెడ్డి, వ్యవసాయ శాఖ ఏవో ప్రసాద్, గ్రామ టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, సర్పంచ్ రఘురాంరెడ్డి, చంద్రారెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతన్నా మీ కోసం మన మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - హొళగుంద: అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం రెండవ విడత నిధులను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నదాతల ఖాతాల్లో నేరుగా జమ చేసిన సందర్భంగా, ఆలూరు టీడీపీ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు రైతన్నా మీ కోసం మన మంచి ప్రభుత్వంకార్యక్రమాన్ని ఆర్‌వీకే3లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుటామి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం తీసుకువస్తున్న పలు సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రోత్సాహాలు, వ్యవసాయ రంగ అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు కలిగిన రైతన్నా మీ కోసం పుస్తికను రైతులకు అందజేశారు. టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు చిదానంద, ప్రసాద్, సీనియర్ నాయకులు పంపాపతి, దుర్గయ్య ఎర్రి స్వామి, ఆదాం పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ అభివృద్ధి

విశాలాంధ్ర - కల్లూరు : ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణం అభివృద్ధి చెందుతుందని క్లస్టర్ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ & డీన్ డాక్టర్ నాగ రాజు శెట్టి మాట్లాడుతూ బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈఎం హరీష్ బాబు ఆధ్వర్యంలో వెంకన్న బావి ప్రాంగణంలో యూనిట్-2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హెచ్ఎం కాశయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీన్ నాగ రాజ్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి పరిసరాల్లో, చదివే ప్రాంతాల్లో ఎక్కువగా మొక్కలు నాటాలని, ఎక్కువ చెట్లు ఉంటే సమాజానికి ఎంతగానో ప్రయోజనం కలుగుతుందని సూచిం చారు. డాక్టర్ విమలా రోధే విద్యార్థులకు పోషకా హారంపై అవగాహన కల్పించారు. యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.అనూష ఆధ్వర్యంలో దిన్నెదేవర పాడు గ్రామంలో ఉదయం గ్రామీణ పరిసరాలు, మందిరాల్లో స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం నన్నూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి మహిళల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. హెచ్. నాగరాణి కుమారి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేవీఆర్ మహిళా కళాశాల యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.నిఖిత ఆధ్వర్యంలో మామిదాలపాడు గ్రామంలో ఉమెన్ సేఫ్టీ &సెల్ఫ్ డిఫెన్స్‌పై కరాటే మాస్టర్ టి.శ్రీనివాసులు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం డాక్టర్ ఆరతి చక్ర పోషకా హారంపై అవగాహన కల్పించి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఎంహెచ్వో కార్యా లయం నుండి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున, డాక్టర్ నమ్రత పాల్గొని మహిళల ఆరోగ్యం, స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. జీడీసీ ఫర్ మెన్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.రోషన్ ఆధ్వర్యంలో వెంకాయపల్లెలో నిర్వహిం చిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి వెంకటయ్య, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్ హాజరై ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. జీడీసీ ఫర్ మెన్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో ముజఫర్నగర్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో ఈగిల్ సెల్ ఎస్సై సుజన్ కుమార్ మాదకద్రవ్యాల వినియోగ సమస్యలపై అవగాహన కల్పించారు.

పలకరింపు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం రెండో వార్డ్‌లో నివసిస్తున్న వైసీపీ నాయకులు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బీఎస్ నాగరాజును, ఆయన అనారోగ్యంపై పరామర్శించేందుకు కర్నూలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక, సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ,నాయకులు కేఆర్ రామకోటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ప్రస్తుతం నాగరాజు చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని రేణుకమ్మ ఆకాంక్షించారు. బి.నాగరాజు పార్టీ కోసం చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, పూర్తిస్థాయి ఆరోగ్యంతో త్వరలోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధికి తన సేవ కొనసాగించాలని ఆమె సూచించారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రేణుకమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు కామర్ది నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, 2వ వార్డ్ కౌన్సిలర్ గడిగే అంపమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గుర్వ మాబాష, జెరుబండి రగువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లి, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బసిరెడ్డి, బీఎస్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.